మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 28 నవంబరు 2023 పేజీలు 8


# గొర్రెల మందపై తోడేళ్ళ దాడి

## - ప్రతిపక్షాలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శ



**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్ :** గొర్రెల మందపై తోడేళ్ళు దాడిచేస్తున్నట్లు ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి సియం అంటున్న బిజెపి వాళ్ళు ఉత్తరాదిలో ఎందుకు బిసి సియంను చేయలేదు అన్నారు. బిసి నాయకునిపై బురుదజల్లే ఆ పార్టీ బిసిలను సియం చేస్తుందా

మిగతా 2లో

# బిజెపి గెలవకుంటె..

# పాలమూరు మరో పాతబస్తి

## మహబూబ్‌నగర్ రోడ్‌షోలో బిజెపి నేత రాజాసింగ్





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పార్టీ జనతాపార్టీ అభ్యర్థి మిథున్ రెడ్డి గెలవకుంటే పాలమూరు భవిష్యత్‌లో మరో పాతబస్తిలా మారే ప్రమాదం ఉందని బిజెపి నేత, గోషామహల్ యంఎల్ఏ అభ్యర్థి రాజాసింగ్ ఆరోపించారు.

మిగతా 2లో

# వ్యతిరేకతపై కుల - దైవ అస్త్రం

- గుడుల పేరున నగదుపంపిణి
- ఉద్యోగ నిరుద్యోగ రైతు వర్గాల్లో వ్యతిరేకత
- ప్రజా బలంతో కాంగ్రెస్
- మనీ మద్యం బలంతో బిఆర్ఎస్?



బొప్పల్లిలో ఎమ్మెల్యే కుమారుడు డబ్బులు పంపిణిచేస్తున్న దృశ్యం(ఫైల్)



బిఆర్ఎస్‌కౌన్సిలర్ దుకాణంనుండి మద్యంతరలుతున్నదృశ్యం(ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల పోలింగ్ కేవలం మరో రెండు రోజుల మాత్రమే మిగిలిఉంది. తమ అదృషాన్ని పరీక్షించుకోవడం కోసం ఈ చివరి క్షణాల్లో నేతల ఎత్తుగడలు వ్యూహ ప్రతివ్యూహాలతో రాజకీయాలకు పదును పెడుతున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రధాన పోటీ బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కొనసాగుతుంది. స్వచ్చతా, సానుభూతి, రాజకీయాల్లో ఎంతో కాలంగా నిలబెట్టుకుంటూ వస్తున్న ప్రజా బలం ఆధారంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో కొత్తకొత్త వ్యూహాలతో వివిధ వర్గాలనుండి ప్రభుత్వంపైనా వ్యక్తిగతంగా తనపైన వస్తున్న వ్యతిరేకతలనుండి బయటపడేందుకు యత్నిస్తున్నాడు. ఇందులో చెప్పుకుంటున్న చేసిన అభివృద్ధి పథకాల కన్నా వాటి కన్నా భిన్నంగా వస్తున్న ప్రజా వ్యతిరేకతలనుండి బయట పడేందుకు మనీ మధ్యం, గుడులకు చందాలు, కులసంఘాలకు వాగ్దానాల ఆయుధాలను వాడుతు న్నాడన్న ఆరోపణలున్నాయి.

● ఎన్నికల్లో ఓటు ఎవరికన్నవిషయంలో ప్రజలనాడి పట్టడం అంత సులువేంకాదు. సర్వేలు అన్నది కొంత వరకు ప్రామాణికంగా తీసుకుంటున్నా బ్యాలెట్ బాక్స్‌దాకా వెల్లే సరికి తారుమారు కావడం సర్వసాధారణం. ప్రస్తుత ఎన్నికల ఒరవడి చూస్తే ప్రజలు మావైపే ఉన్నారని ప్రచారం చేసుకోవడమే తప్ప గట్టిగా తమకే ఓటు అన్న పరిస్థితి ఏ ఒక్కరికీ లేదు.గతంలో గ్రామంలో ఒక పార్టీకి చెందిన వారు మరోపార్టీ సభలు సమావేశాలకు వెల్లేవారు కాదు.

మిగతా 2లో

# కార్తీక సోమవారంతో శక్తిపీఠంలో హోరెత్తిన జనం



- గాంధీ విగ్రహం నుండి దేవాలయం వరకు ట్రాఫిక్‌తో అల్లాడిన భక్తులు
- కార్తీక దీపాలతో కళకళలాడిన ఆలయాలు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా తెలంగాణ రాష్ట్రంలోని విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో

మిగతా 5లో

# నిర్లక్ష్యమా? అవగాహనా రాహిత్యమా?

- ఎన్నికలకమీషన్ ఆదేశాలకు తూట్లు
- పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో తొలగని గందరగోళం
- అధికారులది తలోమాట
- స్పందించని జిల్లాఎన్నికల అదికారి



కొల్లాపూర్ రిటర్నింగ్ అదికారి వద్ద సమస్య వివరిస్తున్న సర్వీస్ ఓటర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ఎన్నికల కమీషన్ రూపొందించిన మార్గదర్శకాలు నాగర్‌కర్నూల్‌లో అపహాస్యమవు తున్నాయి. ఎన్నికల విధులునిర్వహిస్తున్న అదికారుల నిర్లక్ష్యం అవగాహనా రాహిత్యం వల్ల ఎందరో ఉద్యోగులు తమ ఓటుహక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కేవలం ఈ ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉండగా నాగర్‌కర్నూల్ కలెక్టర్‌కార్యాలయంలో ఏర్పాటు చేశామని చెపుతున్న ఎంప్లాయిస్ సర్వీస్ ఓటర్ల ఫెసిలిటేషన్ సంటర్లు ఆచూకి కనిపించడంలేదు. ఈ గందరగోళం విషయంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఇతరబాధ్యతా యుతమైన అదికారులనుండి సరైన సమాదానం రావడంలేదు.ఇంత జరుగుతున్నా జిల్లా ఎన్నికల అదికారి దృష్టికి విషయంవెల్లిందా లేక ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదా అన్న

మిగతా 2లో




అచ్చంపేట కేంద్రంవద్ద ఖాళీకుర్చీలు, గోడకు ఓ స్లిప్పు

# పదేళ్లైనా తెలంగాణ ప్రజల కలలు..

# కలలుగానే మిగిలిపోయాయి

- ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో బీఆర్ఎస్ లేదు
- బీజేపీ, బిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటయ్యాయి
- మహిళలకు సముచిత స్థానం దొరకలేదు
- తెలంగాణలో అత్యధిక ధనవంతమైన పార్టీ బిఆర్ఎస్
- మీ బీసీ బిడ్డను గెలిపించండి.. మీ కోసం పోరాడుతుంది
- కాంగ్రెస్ విజయభేరి యాత్రలో ప్రియాంక గాంధీ

**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం లేదని.. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో.. రాబోయే ఐదేళ్లు ఎలాంటి పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని మేళచేరువు రూట్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో ప్రియాంక గాంధీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాత్రమే ధనవంతులయ్యారని.. పేదల జీవితాలు ఏమీ మారలేదన్నారు. బీఆర్ఎస్ పాలన పై విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో





## పాలమూరు మరో పాతబస్తి

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డికి మద్దతుగా రాజాసింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారు అని తెలిపారు. గత 10 సంవత్సరా లుగా పరిపాలించిన టిఆర్‌యస్ ప్రభుత్వానికి, యంఎల్‌ఏలకు బాయ్ బాయ్ చెప్పాల్సిన అవసరం సమయం వచ్చింది. టిఆర్‌ఎస్ యంఎల్‌ఏలను ఇంటికి తొలి రిటైర్మెంట్ ఇద్దాం. బంగారు తెలంగాణ చేస్తున్నాడు చేసిండా బంగారు తెలంగాణ ఏమో కానీ అప్పుల తెలంగాణ చేసిండు. మన కడుపులో పుట్టే బిడ్డ మీద కూడా 1,25,000 అప్పు చేసిండు. కార్యకర్తలను నేనొక్కటే చెప్తున్నా మన బిజెపి గెలవకుంటే పాలమూరు పాతబస్తీ అయితది. భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి మిథున్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి తీసుకుపోవడానికి నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడ పోటీ చేస్తున్న మిథున్‌రెడ్డి అభ్యర్థన మేరకు ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ ఆయన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి అభ్యర్థి మిథున్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరును మరో పాతబస్తీల మారకుండా ప్రజలు సహకరించాలని కోరారు. 1వ నెంబర్ బటన్ మీద మీటర్ నొక్కుతే తనను గెలిపించనవారు అవుతారు అని తెలిపారు. ఇందు కోసం కమలం పువ్వు గుర్తుమీద బటన్ నొక్కాలని సూచించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న శ్రీనన్నలకు బాయ్ బాయ్ చెప్పాలని రాజాసింగ్ కోరారు.

## నిర్లక్ష్యమా? అవగాహనా రాహిత్యమా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్న ఉద్యోగుల్లో కల్గుతుంది. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు సంబందించిన పోస్టల్ బ్యాలెట్‌కేంద్రాలు ఆదివారంఉదయం ప్రారంబించను న్నట్లు జిల్లా ఎన్నికల అదికారి ప్రకటించగా సాయంత్రం 4గంటలకు కేవలం ఒక్క కొల్లాపూర్ కేంద్రం మాత్రమే ప్రారంభమైంది.అచ్చంపేట పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సంటర్ ఆచూకీ లేదు.ఉద్యోగులు వచ్చి విచారించినా సమాదానంలేదు. పైగా నోడల్ అదికారి పత్యానాయక్‌ను అడిగితే నిన్నటిదాకా ఓటువేసి వెల్లారు మీరు ఎందుకురాలేదంటూ ప్రశ్నించడం పలువుర్ని ఆశ్చర్యపరిచింది. గత రెండురోజులుగా ఆయన తెరుచుకోనిసంటర్ల విషయంలో ఇలానే తప్పుడుసమాచారం ఇవ్వడమేంటని పలువురుప్రశ్నిస్తున్నారు. ఇక సోమవారం ఉదయం అచ్చంపేట పోలింగ్ బూత్ అంటూ ఓ చిన్న కాగితం ముక్కగోడకు అంటించినాఅక్కడ ఎవ్వరూ లేకపోవడం ఎలాంటిఏర్పాట్లు లేకపోవడంతో ఉద్యోగులు వెనుదిరిగి పోతున్నారు. ఈ విషయంలో సమాదానం చెప్పేవారే కరువయ్యారు. ఇతరజిల్లాలో ఓటు హక్కు కల్గిఉండి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉద్యోగం చేస్తున్న పలువురు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ట్రైనింగ్‌కు వచ్చినప్పుడు ఓటుహక్కు వినియోగించుకోవచ్చని చెప్పిన అదికారులు ఆ విషయాన్ని పట్టించుకోవడంలేదని పలువురు అరోపిస్తున్నారు. ఇందులో వనపర్తి ఇతర జిల్లాలు కూడా ఉన్నాయి. ఐతే ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, అచ్చంపేట నియోజకవర్గాల కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంకొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంకూడా ఆదివారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి ప్రారంభించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక సర్వీస్ ఓటర్ల విషయం కూడా ఇలాగే ఉంది. నాగర్‌కర్నూల్ నుండి ఇతర నియోజకవర్గాలకు చెందిన ఇద్దరుజర్నలిస్టులు డిపిఆర్ఓ ద్వారా 12డి ఫాం అందజేశారు. వాటిని నాగర్‌కర్నూల్‌లోని పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పత్యానాయక్‌కు కవరింగ్ లేఖతోపాటు డిపిఆర్ఓ అందజేశారు. ఐతే ఇతర జిల్లాకు చెందిన జర్నలిస్టులకు ఓటు రాగా ఇదే జిల్లా పరిధిలోని కొల్లాపూర్ ఓటర్‌కు రాలేదు. ఈ విషయంలో కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌ను ప్రశ్నించగా సకాలంలో ఫాం తమకు అందలేదని, అసలు డిపిఆర్ఓ నేరుగా రిటర్నింగ్ అదికారికి 12డి ఫాంను పంపలేదని ,అసలునోడల్ అదికారికి ఎందుకు ఇచ్చారని ఇలాపొంతనలేని సమాధానాలు ఇచ్చారు. ఒకే కవరింగ్ లెటర్‌ద్వారాఇద్దరు జర్నలిస్టులకు సంబందించిన పేర్లను నాగర్‌కర్నూల్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారికి ఇస్తే ఇతరజిల్లాకు చెందిన జర్నలిస్టుకు రాగా స్వంతజిల్లాలో ఎందుకు తేడాలొచ్చాయన్న ప్రశ్నకుజవాబులేదు.ఇది పూర్తిగాఅదికారుల నిర్లక్ష్యంగా భావించాల్సి వస్తున్నది.

## బిఆర్‌ఎస్ ప్రచారంలో ఘర్షణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలో సోమవారం బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దాంట్లో భాగంగా లింగసానిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. వెంటనే తెరుకున్న పోలీసులు స్వల్ప లాటిచార్జ్ చేశారు. దీంతో ఘర్షణ సద్దుమనగడంతో ప్రచారం యధావిధిగా కొనసాగింది

## వ్యతిరేకతపై కుల - దైవ అస్త్రం

(మొదటి పేజీ తరువాయి)

చివరికి గ్రామంలో సమావేశాలు జరిగినా ఇంటి ముందు ఉండి గమనించడమే తప్ప సభాస్థలికి వెళ్లే పరిస్థితులు లేని నిబద్ధత ఉండేతి. ప్రస్తుత కొత్త ట్రెండ్‌లో ఎవరు కూలీ డబ్బులుఇచ్చినా పోలోమంటూ వెల్లడం జైకొట్టడం సర్వసాధారణంగా మారింది. ఈక్రమంలో తమవారెవరో అవతలి వారెవరో పక్కాగా లెక్కలేసే పరిస్థితి లేకుండా పోయింది. నాగర్‌క ర్నూల్‌లో ప్రధానరాజకీయపక్షాలయిన కాంగ్రెస్ బిఆర్‌ఎస్‌లు ప్రచారంలో నువ్వా నేనాఅన్న తీరులో దూసుకు పోతున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే ఆగడాలు, అవినీతి, భూకబ్జాలు ప్రధానంగా నల్లమట్టి అంశాల గురించి ప్రజలకు వివరిస్తూ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేకుండా తమ మంచితనం గూర్చి కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్‌రెడ్డి ఆయన తండ్రి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్‌ఎస్ అభ్యర్థి మర్రిజనార్ధన్ రెడ్డి ప్రచారం మాత్రం బహుముఖ వ్యూహంతో కొనసాగుతుంది. ప్రధానంగా తాను చేసిన అభివృద్ధిపనులు చేయబోయే పనులతోపాటు బెదిరింపు ప్రసంగాలు, దురుసు వ్యవహారాలతో ప్రచార బరిలో ఉన్నారు.

**ఉద్యోగ నిరుద్యోగ వర్గాల్లో వ్యతిరేకత..**

రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీపైనా, స్థానిక ఎమ్మెల్యే గా తనపైనా, తన అనుచరులపైనా ఉన్న ప్రజా వ్యతిరేకతను అధిగ మించేం దుకు మర్రి జనార్ధన్ రెడ్డి నానా అవస్థలు పడుతున్నాడు. ప్రభుత్వ పరంగా ఉపాధ్యాయుల బదిలీలు, పిఆర్‌సి, సిపిఎస్ తదితర సమస్యలపై సుదీర్ఘకాలం గా పోరాటం చేస్తున్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్ల సుదీర్ఘకాల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వపరంగా వేయని ఎత్తుగడలేదు. రెవిన్యూను నిర్వీర్యం చేసేందుకు కొనసాగిస్తున్న ప్రయత్నాలను మౌనంగా భరిస్తున్నారు ఆశాఖ ఉద్యోగులు, అసంపూర్తిగా ఉన్న విఆర్‌ఎల సమస్య, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేశామన్న విషయంలో గందరగోళం, గతంలోఆర్టీసి ఉద్యోగుల సమ్మెకాలంలో పలువురు మరణించినా కనికరించని పరిస్థితి, నమ్మబల్కడం ఆతర్వాత నట్టేటా ముంచే రకం అన్న అభిప్రాయం ఆయా వర్గాల ఉద్యోగుల్లోనెలకొంది. క్రమశిక్షణ సమ్మెలు నిరసనలకు అవకాశంలేని డిసిప్లేన్ విభాగం అయిన పోలీసుల్లో గూడుకట్టుకున్న అగ్రహం తక్కువేం కాదు. ఎమ్మెల్యేల లేఖలతో పోస్టింగ్‌లు దక్కించుకున్న కొందరు అధికారులు మినహా క్రింది స్థాయి ఉద్యోగుల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నొలకొంది. మరీ హెూంగార్డుల సంగతి చెప్పనక్కరలేదు. ఇటీవలే ఓహెూంగార్డు ఉన్నతాదికారుల వేదింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డసంఘటన సంచలనం రేకెత్తించింది. పోలీస్‌శాఖలో జీతభత్యాలు సకాలంలో రాకపో వడం డిఎ సరెండర్‌లీవ్‌లుతోపాటు పలుసమస్యలతో సతమత మవుతున్న క్రమంలో బయటకు చెప్పుకోలేకపోయినా అదికారపార్టీపై ఉన్న ఆగ్రహాన్ని తీర్చుకునేందకు ఈ ఎన్నికలే అవకాశం అన్న భావనతో ఉన్నట్లు ఆయా వర్గాల్లో వినిపిస్థున్నది. ఇక నిరుద్యోగుల సంగతి వేరే చెప్పనక్కరలేదు. తెలంగాణా వస్తే ఉద్యోగాలు అన్న ఆశతో తమ తల్లి దండ్రులపై వత్తిడి తెచ్చి టిఆర్‌ఎస్‌కు ఓట్లు వేయించిన యువత ఉద్యోగనోటిఫికేషన్లు లేకపోవడం రాసిన పరీక్షల్లోఅవకతవకలతో రద్దుకావడం అడిగిన వారిపై లాఠీల ప్రయోగం మనసులను గాయపర్చింది.నిరుద్యోగ భృతి అన్న శుశ్క వాగ్దానం పై కూడా చర్చకొనసాగుతుంది.

**శాపాలుగా పథకాలు, దురుసు ప్రవర్తన..**

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తమను ఎన్నికల్లోగట్టెక్కిస్తాయన్న ఆశలు కూడా అడియాశలయ్యే పరిస్థితి నెలకొందన్న విషయం నేతలకు అర్ధమయింది. వారు ప్రవేశపెట్టిన పథకాలే వారి గెలుపు పట్ల శాపాలుగా మారే పరిస్థితి. దళిత బంధు, డబుల్ ఇండ్లు, గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ , కటాఫ్ డేట్‌లు అసంపూర్తి రుణమాఫీ తదితర పథకాలు ఇసుక జల్లి దయ్యాలను లేపినట్లుగా పథకం లబ్దిదారుల కన్నాఅసంతృప్తి వాదులే ఎక్కువయ్యారంటు న్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రతి మండలంలో తనసామాజిక వార్గానికిచెందిన వ్యక్తులకే ప్రాధాన్యత ఇవ్వడమేగాక తన వద్దకు ఏపనికిరావాలన్నా సదరునేత తో కల్సి రావాలని చెప్పడంతో ఎస్సీ, బిసి ఇతరసామాజిక వర్గాల్లో వ్యతిరేకత ఏర్పడినట్లుతెలుస్తుంది. తాము ఎన్నికల్లో పనిచేశామని, కార్యకర్తలుగా గ్రామాల్లో పార్టీ బలోపేతానికి పునాదులుగా మారితే కేవలం ఒక వ్యక్తికే ప్రాధాన్యత ఇస్తూ తమను చిన్న చూపు చూస్తున్న చేదు అనుభవాలు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉదన్న విషయంస్పష్టంగా తెలుస్తుంది. తెలకపల్లి ఎంపిపి కొమ్ము మధు దళితుడైనతనను ఎంతచిన్న చూపు చూస్తూ అవమాన పరిచారన్న విషయాన్ని ఆవేదనతో విలేఖరుల సమావేశంలో చెప్పుకోవడం ఓ చిన్న ఉదాహరణ మాత్రమే నంటున్నారు. దీనికితోడు స్వయంగా తన పార్టీనేతలు కార్యకర్తలతో వ్యహరించిన దురుసు వ్యవహారం కూడా ఈఎ్నికల్లో ప్రతికూలత చూపించనున్నదంటున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరులుగానే కాదు తోడునీడలా ఉండే నేతలతో వైరం కూడా బహిరంగ రహస్యం .ఉభయులకు ఉన్న అవసరాల రీత్యా ప్రజల్లో కల్సి ఉన్నట్లు కనిపించినా అంతర్గతంగా ఒకరినొకరు గతంలో లాగా పూర్తి స్థాయిలో విశ్వసించే పరిస్థితిలేదని పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది.

**గుడులు కులాల పేరిట నగదు పంపిణి..** బిఆర్‌ఎస్ అభ్యర్థి ఈ ఎన్నికల్లో పార్టీతో పాటు తనపైనా ప్రజల్లోవస్తున్న విభిన్న వ్యతిరేకతలనుండి బయట పడేందుకు ఎన్నో ఎత్తుగడలు ప్రచారాలు కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజా బలం అంతంత మాత్రమే కావడంతో మద్యం డబ్బుల పంపిణిపై ప్రధానంగా దృష్టిసారించినట్లు విపక్షాల ఆరోపణలకే గాక జరుగుతున్న పరిణామాలుకూడా వెల్లడిస్తున్నాయం టున్నారు. గుడుల నిర్మాణాలకు ఆర్థిక సహాయం పేరిట కొన్ని కులాల వారికి వర్గాలకు నగదు పంపిణి చేస్తున్న విషయం, అక్రమంగా పెద్దఎత్తున మద్యం పంపిణి విషయంకూడా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు వెల్లిన విషయం బహిరంగరహస్యం.

## కలలుగానే మిగిలిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ఇది ఎన్నికల సమయమని.. ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యలపై అవగాహన లేదని.. కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయాలన్న ఆలోచనలేదని విరుచుకుపడ్డారు. ఒకవైపు బిజెపి, బిఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు రాష్ట్రం రాకముందు ఒకలా.. రాష్ట్రం వచ్చాక ఒకలా ఉన్నారన్నారు. ప్రజలకు కష్ట కాలంలో ప్రభుత్వం ఎలాంటి సహకారం చేయలేదన్నారు. ప్రజలకు ఏం కావాలన్నది బిఆర్‌ఎస్ వాళ్లకు ఆలోచన లేదన్నారు. మనందరికీ తెలుసు చాలా మంది ఉపాధి కోసం అవస్థలు పడుతున్నారన్నారు. నేటి కాలంలో నిరుపేదలు సైతం తమ పిల్లలను మంచిగా చదివించాలని ఆశిస్తున్నారన్నారు. మా పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆలోచనతో ఉందన్నారు. సమాజంలో ఎంతో బాధ్యతతో కష్టపడుతున్న మహిళలకు సముచిత స్థానం దొరకలేదన్నారు. ప్రభుత్వం నుండి సరైన సహకారం అందలేదు కదా.. కనీసం గుర్తిపు లభించలేదని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ నుండి ఎలాంటి సహకారం అందే పరిస్థితి ఇక్కడ లేదన్నారు. యే ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్నారు. ఉన్న ప్రాజెక్టులో సైతం కమీషన్ల మీద నడిచాయన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు కేవలం వారి సంక్షేమం కోసమే ఆలోచించారన్నారు. భూ మాఫియా, ఇసుక మాఫియా, కల్లు దందా వంటి అన్ని అక్రమాలు ఇక్కడి నాయకులు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజల ముందుకు రావడం.. మాయ మాటలు చెప్పడం.. తర్వాత ఎవరిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో అత్యధిక ధనవంతమైన పార్టీ బిఆర్‌ఎస్ అన్నారు. తెలంగాణ నిరుపేదల సొమ్ము బిఆర్‌ఎస్ నాయకుల జేబులో ఉందని విమర్శించారు. అధికారపార్టీ కేవలం సంపాదన దెయ్యంగా పనిచేస్తుంద న్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లో ఎలాంటి మార్పు లేదని, ప్రధాని సైతం దేశంలోని పెద్ద పెద్ద సంపదలను అంబానీ, ఆదాని వంటి పెద్ద నాయకులకు కట్టబెట్టారన్నారు.ఆదాని ఒక్క రోజు సంపాదన రూ.1600 కోటు అన్నారు. ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలకు రుణమాఫీ చేయలేదు కానీ.. అధనవంతులకు దోచి పెడుతున్నారని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ మనకు కేవలం అప్పులే మిగిలాయన్నారు. ఎక్కడెక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందో అక్కడ అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పక్కనఉన్న కర్ణాటకలో ఆరుపథకాలు పకడ్బందీగా అమలు అవుతున్నాయన్నారు. మహిళలకు రూపాయి చార్జీ లేకుండా బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. కావాలంటే పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా ఉన్నాయో కనుక్కోవాలన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్భం ఫారం హౌస్ నుండి నడుస్తుందని విమర్శించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేవలం భూ దండాలు నడుస్తున్నాయన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. రూ.2500 పెన్షన్, రూ.500 కె సిలిండర్ అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు 24 గంటల పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంట్లో పెద్ద మనుషులకు రూ.4 వేల చప్పున పెన్షన్ ఇస్తామన్నారు. తెలంగాణ లో రూ.10 లక్షల వరకు భీమా ఉంటుందని, రాజస్థాన్ లో మొదటి సంవత్సరంలో 2 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాజస్తాన్లో ఉన్న విధంగా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో అత్యాధునిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలు ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్, ఎస్సి , ఎస్టీ లకు రూ.12 లక్షలు ఇస్తామన్నారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు తులం బంగారం, రూ.1 లక్ష ఇస్తామన్నారు. ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టుకోవడానికి రూ.6లక్షలు, దళిత బిడ్డల కోసం ఫిజు రియంబర్స్మెంట్ ఇస్తామన్నారు. గద్వాల చీరలు ఇంత ప్రసిద్ధమున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదన్నారు. మీ బిసి బిడ్డ సరితను గెలిపించాలని, మీకోసం పోరాడుతుందన్నారు.

## గొర్రెల మందపై తోడేళ్ళ దాడి

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. ఏం చేశాడని రేవంత్ రెడ్డికి వేయ్యిల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు రౌడిసీటర్లు, దుర్మార్గులను వెంటవేసుకొని తిరుగుతున్నారని మంత్రి విమర్శించారు. కుట్రతో రైతు బంధును ఆపి అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లో తాను చేసిన అభివృద్ధిని చూసి వోర్వలేక ప్రతిపక్షాలను కుట్ర పన్నుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు యధావిధంగా కొనసాగాలంటే మరోసారి బిఆర్‌యస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన సూచించారు. మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి మన్యం శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి పి. చంద్రశేఖర్ మీడియా సమావేశంలో టిఆర్‌యస్ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో సోమవారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు, కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాటలు నమ్మొద్దని తెలిపారు, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఈనెల 30న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి తమ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, గోరటి శ్రీనివాసులు, ప ర్షపాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శానాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా సర్పంచ్ లక్ష్మి వెంకటస్వామి సోమవారం రోజున గ్రామంలో గడపగడపకు తిరుగుతూ అసెంబ్లీ ఎన్నికల నియోజక వర్గ అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ మళ్లీ నిరంజన్ రెడ్డి ని గెలిపిస్తే మన గ్రామం అభివృద్ధిలో ముందు ఉంటుందని, ఆయన వల్లే గ్రామ అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరు వారి ఓటును బి ఆర్ ఎస్ పార్టీ కార్ గుర్తు కు వేసి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనకుందని చెప్పడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పాలన వల్ల మన గ్రామ అభివృద్ధి ఏమి జరగలేదని ,చిన్న గ్రామ లను పంచాయితీ లుగా మార్చి తమ గ్రామం ఇప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వం ఏం డెవలప్మెంట్ అయిందని ప్రజలే గుర్తించాలని తెలిపారు.కావున అందర్ కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి నీ గెలిపియాలి కోరారు,సర్పంచ్ తో పాటు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో బిఆర్ఎస్ బహిరంగ ర్యాలీ





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గల్లి గల్లి తిరుగుతూ, బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకద్ర జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్ మరియు వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు మహిళలు, గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూరే విధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని ఎంపిటిసి కిష్టన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్, తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి, బాలా చందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, గోవిందమ్మ, కురువ రవి, నీలి ఆంజనేయులు, వెంకటన్న, చంటి గౌడ్, సేరి శేఖర్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మొక్కుల రేడు.. కురుమతి రాయుడు

**- కురుమన్న కొండకు పోటెత్తిన భక్తజనం - కార్తీకదీపాలు వెలిగించి పరవశించిన భక్తులు**
**- యాత్రికులతో కిక్కిరిసిన వ్యాపార దుకాణాలు**





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తిక పౌర్ణమి సోమవారం సందర్భంగా శ్రీ కురుమూర్తి క్షేత్రం భక్తుల తో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ఎడ్ల బండ్లు, ద్విచక్ర వాహనాలపై శ్రీ కురుమూర్తి స్వామి కొండకు తరలివచ్చారు. కొండ దిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకు బారులు తీరి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. పల్లె భక్తజనం స్వామివారికి కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు స్వామివారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి పరవశించిన భక్తజనం: కార్తీక పౌర్ణమి సోమవారం కావడంతో స్వామివారి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులు కార్తీక దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. కొండ దిగువన రాజగోపురం ముందు కార్తీక దీపాలను జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి వెలిగించి స్వామిని దర్శించుకున్నారు. జాతర మైదానం భక్తుల తో నిండిపోయింది. భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. ఆపదమొక్కులరేడు ..కురుమతి రాయుడని భక్తులు కొలుస్తారు. వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడి : శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వచ్చిన భక్తజనం స్వామిని దర్శించుకున్న అనంతరం జాతర మైదానంలో వెలసిన వ్యాపార సముదాయాలు యాత్రికులతో సందడిగా మారాయి. మిఠాయి దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు, రంగులరాట్నాల వద్ద యాత్రికులతో కిక్కిరిసిపోయాయి.

# ఈనెల 30న జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్ :** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. పోలింగ్ రోజు సన్నద్ధత, ఈవియం డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల ఏర్పాటు పై సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ వివరిస్తూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిక్టరియల్ అధికారులకు పూర్తి శిక్షణ ఇచ్చి అన్ని వసతులతో సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సైతం ఒక్కో కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈవియం డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ కే. సీతారామ రావ్, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకటరామ రెడ్డి, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్, నోడల్ అధికారులు తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ సిద్ధరామయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత వేడుకల్లో 30 మంది జంటలు పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గౌరయ్య ప్రవచనం చేశారు. కార్తిక మాసం ప్రత్యేకత, కార్తిక దీపోత్సవం యొక్క విశిష్టత, కార్తీక దీపారాధన వల్ల కలిగే మంచి, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహత్యం, రథ వేడుక విశేషాలను భక్తులకు వివరించారు. ధనికులైన పేదలైన ఏ వర్గం వారైనా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తితో ఆచరించి స్వామివారి అనుగ్రహం పొందవచ్చాన్నారు .భక్తితో వ్రతాన్ని ఆచరించి నైవేద్యంగా ఏది సమర్పించిన స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమని అన్నారు.వ్రత వేడుకలు నిర్వహిస్తూ కావలసిన వారిని వ్రతానికి ఆహ్వానించి తీర్థప్రసాదాలు అందించాలని సూచించారు. కార్తీక మాసం పరమ పవిత్రమైన మాసమని ఈ మాసంలో సామూహిక వ్రత వేడుకలు నిర్మించడం చాలా విశేషమైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రతినిత్యం ఆలయ సందర్శన ,దైవ చింతన ,భగవన్నామ స్మరణ చేపట్టాలని గౌరయ్య సూచించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి. ఆంజనేయులు సూర్య ,సివి.ఆంజనేయులు,పోలేపల్లి అనంత కుమార్, చిన్న కృష్ణయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు శరణప్ప దంపతులు అన్నదాన కర్తలుగా అన్నదానం చేపట్టారు.

## ప్రచారం నిర్వహించిన మంత్రి బంధువులు



**అడ్డాకుల మేజర్ న్యూస్:** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల చెడు గ్రామంలో సోమవారం ఉదయం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి బంధువులు జయంతి. సుశాంతి, సంజీవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ఓటర్లకు వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునగాల చెడు సర్పంచ్ విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, బిఆర్ఎస్ పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షులు వేణు యాదవ్, ఎంపీటీసీ చంద్రయ్య, మమత, వెంకట్ రాములు, మహిళలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - బిసి అధ్యక్ష కార్యదర్శులు



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ మేధావుల సంఘం అధ్యక్షులు జి.పాండురంగం మాట్లాడుతూ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఓటు అనేది కీలకమైనదని ఆ ఓటు ద్వారా మన హక్కులను సాధించాలంటే ప్రతి ఒక్కరు ఈనెల 30న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజల హక్కును ఓటు ద్వారా పొందాలని వారు తెలియజేశారు. బిసి నాయజుడికి ఓటు వేస్తే మన ప్రాంతం ఇంకా ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ప్రతి ఒక్కరు ప్రజలకు ఎప్పుడూ వెన్ను ఉండే వ్యక్తికి ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ, మహబూబ్నగర్లో ప్రతి కుల సంఘాలకు భవనాలను భూమి ఇవ్వడం వారికి ఫంక్షన్ హాల్ కమిటీ హాల్లో ఇంతవరకు ఏ ప్రభుత్వము చేయలేదు. కానీ ఈ రోజు ఈ ప్రభుత్వం అదేవిధంగా కరోనా సమయంలో ఎంతోమందికి వైద్యపరంగా ఆదుకున్న వ్యక్తి కావున ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని వాడుకోరారు. కార్యక్రమంలో భాను ప్రతాప్ ,మల్లికార్జున్, సారంగపాణి, రవికుమార్, శ్రీనివాసులు, అన్సార్ హుస్సేన్ ,ఈశ్వర్, యాదయ్య ,వేణుగోపాల్, రాజేందర్ ,సతీష్ పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకాల గురించి ప్రచారం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మహిళలలు, కార్యకర్తలతో, ప్రచారంలో భాగంగా గడపగడపకు పర్యటించి, 6 గ్యారంటీల మేనిఫెస్టో గురించి ,కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, కౌకుంట్ల మండల మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మంచి భవిష్యత్తు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నారై కృష్ణారెడ్డి, వ్యాపారవేత్త గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం తర్నికల్ ఉన్నత పాఠశాలకు పదివేల రూపాయల విలువైన పుస్తకాలు,18 వేల రూపాయల విలువైన వైర్ లేస్ మైక్ సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎమ్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు సహకారం అందించాలని, పుస్తకాలు భవితకు సోపనాలని ఆయన పేర్కొన్నారు, దాతలు గోవర్ధన్ రెడ్డి, కృష్ణా రెడ్డి లు మాట్లాడుతూ విద్య వల్ల నే గుర్తింపు లభిస్తుందని వారన్నారు. గ్రామ పాఠశాల, గ్రామ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామన్నారు.

# బీఆర్ఎస్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి...

### - కాంగ్రెస్‌తో కరెంటు కష్టాలు..! బీఆర్ఎస్‌తో బంగారు భవిష్యత్తు..! - జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**బాలానగర్ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు మొదలవుతాయని బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతామని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన బాలానగర్ మండలంలోని వీరన్న పల్లి , ఉడిత్యాల, ఈదమ్మ గడ్డ తండా, పెద్దయ్య పల్లి, సేరిగూడ, బాలానగర్ , నందారం, పెద్దబాయి తండా, తిరుమలగిరి, పోచమ్మ గడ్డ తండా, తదితర గ్రామాలు తాండ గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని ప్రచారం చేసే నాయకులను నమ్మవద్దని వారి మాయమాటలు అసలే నమ్మవద్దని నమ్మి ఓటు వేస్తే మోసపోయి మరో ఐదేళ్లపాటు మోసపోయి గోస పడాల్సి వస్తుందనీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు గత పది సంవత్సరాలుగా తమ నాయకుడు కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అంతర్గతంగా సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ సిస్టం మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు హరితహారం కార్యక్రమంతో మొక్కల పెంపకం రైతు వేదిక నిర్మాణం వైకుంఠ దామాల ఏర్పాటు తాండ లకు గ్రామాలకు బి టి రోడ్ల నిర్మాణం నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం అవసరం మేరకు గ్రామంలో తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు అలాగే సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా రైతుబంధు రైతు , రైతు బీమా , ధాన్యం కొనుగోలు కేంద్రాలు వివిధ రకాల పెన్షన్లు కల్యాణ లక్ష్మి తదితర కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన వివరించారు మరోసారి బీఆర్ఎస్ పార్టీ కి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి బాధ్యతాయుతంగా పనులు చేసి ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం కట్టుబడి ఉంటామని అన్నారు గత 50 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసింది ఏమీ లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే హైదరాబాద్ నగరంలో మత కలహాలు సృష్టించి నగరాల పేరు ప్రతిష్టలను దిగజారుస్తారని అన్నారు ప్రస్తుతం హైదరాబాద్ నగరం దేశంలో ఐటి నగరంగా నెంబర్ వన్ స్థానంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెంబర్ వన్ స్థాయి నుంచి అట్టడుగు స్థాయికి మారుతుందని ! అన్నారు గత 10 సంవత్సరాలుగా కెసిఆర్ లాంటి సమర్థులైన నాయకుని నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడడం సమర్థవంతమైన పరిపాలన ఉండడంతో దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి పరిశ్రమలు తరలివచ్చి తెలంగాణలో ఏర్పాటయ్యాయని అన్నారు తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా వ్యాపార పరంగా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పారిశ్రామికవేత్తలు వేధింపుల గురై నానా ఇబ్బందుల పాలై పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు పరిశ్రమలు మూతపడడంతో ప్రభుత్వ రాబడి తగ్గిపోయి అభివృద్ధి సంక్షేమ ఆగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అన్నారు ప్రజలు అన్ని విధాలు ఆలోచించి సమర్థులైన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు.

## అడ్డాకులలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఎక్కడ ? - మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారో ప్రజలకు చెప్పాలని దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసిఆర్ హయాంలో బెల్టు షాపులను మాత్రమే అభివృద్ధి చేశారని, వారి కుటుంబంలో కొడుకు, కూతురు, అల్లుండ్లకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 5 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన తర్వాత 4 వందల రూపాయలకు మేము ఇస్తామని బిఆర్ఎస్ నాయకులు ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. 9 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు 4 వందల రూపాయలకు సిలిండర్ ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డికి మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, నాయకులు రాములు, ఆజం, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాజా మైనుద్దిన్, నవీన్ చారి, రాజేష్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, నిరంజన్ గోరి, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారంతో శక్తిపీఠంలో హెూరెత్తిన జనం



(మొదటి పేజీ తరువాయి)

కార్తిక సోమవారం రోజు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. వివిధ దూర ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వాహనాలలో ఆటోలలో వివిధ ప్రయాణాలలో ఒక్కసారిగా తల్లి రావడంతో అలంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి దేవాలయం వరకు వాహనాల ట్రాఫిక్ తో భక్తులు నిలిచిపోవడంతో గంటల తరబడి భక్తులు ఇబ్బంది పడవలసి వచ్చింది. కార్తీక సోమవారం పున్నమి కావడంతో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడానికి రాగా భక్తులకు స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడానికి గంటల తరబడి నిరీక్షించవలసి వచ్చింది. ప్రధానంగా మహిళలతో పాటు చిన్నారులు కుటుంబ సమేతంగా వెంట తీసుకొని రావడంతో చిన్నారులు చాలా ఇబ్బందులు పడవలసి వచ్చింది. తుంగభద్ర నదిలో భక్తులు నది స్నానమాచరించి తుంగభద్ర నదికి కార్తీక దీపాలను వెలిగించి నదిలో మహిళలు దీపాలను వదిలేశారు. ఆలయ అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో ఒకేసారి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలిరావడంతో అధికారులు భక్తులకు కల్పించాల్సిన వసతులను కల్పించలేకపోవడంతో ఆలయ పాలక కమిటీ అధికారులు చేతులెత్తేశారు. ఇంత పవిత్రమైన పుణ్యక్షేత్రంలోని దక్షిణ కాసుగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఐదవ శక్తిపీఠముగా విరాజుల్లుతున్న జోగులాంబ దేవి పుణ్యక్షేత్రంలో కార్తీకదీపంలలో ఆలయ పాలకమండలి అధికారులు సరైన వసతులు కల్పించకపోవడంతో భక్తులు వారిపై మండిపడ్డారు. ఒకవైపు పోలీస్ అధికారులు ఇంత పెద్ద మొత్తంలో ట్రాఫిక్కు అంతరాయం కలిగిన చాకచక్యంగా అల్లంపూర్ ఎస్సై రమేష్ తన పోలీస్





సిబ్బందితో నిలిచిపోయిన ట్రాఫిక్ ను అల్లంపూర్ జూనియర్ సివిల్ కోర్టు స్థలంలో వచ్చిన వాహాలను అక్కడికి మళ్ళించడంతో ఆలయంలోని భక్తులు సునాయాసంగా క్యూలైన్లో నిలబడి స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడానికి వీలు కల్పించారు. ఇకనైనా ఆలయ పాలకమండలి అధికారులు ఇలాంటి పుణ్యక్షేత్రంలో వచ్చే భక్తుల కొరకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు వారిని డిమాండ్ చేస్తున్నారు.

## భారీగా మద్యం పట్టివేత



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** అక్రమంగా మధ్యాన్ని నిలువ చేసిన వ్యక్తుల నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ఘటన చిన్నంబావి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ఓబుల్ రెడ్డి కథన ప్రకారం ఇవాళ మధ్యహన్నాం సమయంలో ధగడపల్లి గ్రామంలో ఇళ్లను తనిఖీ చేయగా 48 కాటన్ల మద్యం దొరికాయని మద్యం విలువ సుమారు 4 లక్షల విలువగల మద్యాన్ని నిలువ చేసి ఉంచగా సమాచారం అందుకున్న స్పెషల్ పార్టీ టీం పోలీసులు ఆ వ్యక్తుల ఇంటిపై దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్పగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ఓబులారెడ్డి తెలిపారు. ఇట్టి దాడుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్చార్జ్ ఏడి అగ్రికల్చర్ కొల్లాపూర్ డివిజన్ రవి నాయక్, వీపనగండ్ల ఎస్సై రవి కుమార్ మరియు సిఐ టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ వనపర్తి పాల్గొన్నారు.

## పోలీసులు కవాత్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని తాడిపర్తి బుద్ధారం గోపాల్పేట గ్రామాల్లో పోలీసుల కవాత్ నిర్వహించారు ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ మహేశ్వరరావు ఎస్సై వెంకటేశ్వర్లు ఉత్తరప్రదేశ్ చెందిన పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో విజయకేతన ఎగరవేసిన కొత్తకోట విద్యార్థులు



**కొత్తకోట. మేజర్ న్యూస్ :** ఈనెల 26, 27 తేదీలలో జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన 19 వా జాతీయస్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు కొత్తకోట గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు వెండి పథకాలు సాధించారని క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ గెలుపొందిన విద్యార్థులందరూ ఇటీవల జరిగిన జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఎన్నో పథకాలు సాధించి కొత్తకోట పట్టణానికి మంచి పేరు తీసుకొచ్చారని తెలియజేశారు. వీరిలో అండర్ 07 విభాగంలో లక్ష్మి కాంత్ రెడ్డి, గౌతమ్ యాదవ్, వెంకట్ , ఎండి రిహాన్, బంగారు పతకం , అండర్ 11 సంవత్సరాల విభాగంలో, ఎండి హర్షద్ , ఎం విజయ్ కుమార్, అక్షిత, బంగారం పథకం, అండర్ 09 బాలికల విభాగంలో, యోగేశ్వరి , మేఘన,బంగారు పతకం, అన్విత వెండి పతకం, అండర్, 12 సంవత్సరాల విభాగంలో, సాయి చరణ్, కార్తికేయ, శేఖర్ శేఖర్, వెంకటేశ్వర రెడ్డి, అభినవ్, అభిజిత్,, బంగారు పతకాలు,, వల్లభ, ఆదిత్య, తరుణ్ , వెండి అండర్ 14 సంవత్సరాల విభాగ, నందన్, సాత్విక్ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, సోహెల్, బంగారు పథకాలు ,సాధించారు ఈ విద్యార్థులను క్లబ్బు సభ్యులందరూ కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ ఖాద్రీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్స్ ఎండి జాఫర్ సాదిక్, జి. హరీష్ యాదవ్, ఇంతియాజ్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలి..! దోపిడీ రాజ్యం పోవాలి.!!

**- తెలంగాణ కోట్ల సొమ్మును కొల్లగొట్టి న కేసీఆర్..**

**- అవినీతి బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డిని గెలిపించండి**

**- వనపర్తి రోడ్డు షో,కార్నర్ సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** కేసీఆర్ దోపిడీ రాజ్యం పోయి,ఇందిరమ్మ పేదల రాజ్యం మళ్లీ రావాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు షో లో పిలుపునిచ్చారు. తెలంగాణ కోట్ల సొమ్మును కొల్లగొట్టి న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. సోమవారం వనపర్తి శ్రీనివాసపురం తిరుమల హీల్స్ నుంచి రాజీవ్ చౌరస్తా వరకు రోడ్డు షో చేసి రాజీవ్ చౌరస్తా కార్నార్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగిలేటి మాట్లాడుతూ ధనిక రాష్ట్రమంటూ రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పు చేసి కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల తెలంగాణ సొమ్మును కొల్లగొట్టి దాచుకున్న పెద్దమనిషి కెసిఆర్ అని అన్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వాన్ని గత తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలల్లో కల్వకుంట్ల కుటుంబం పరిపాలిస్తుందని అన్నారు. ఈ పరిపాలనలో తెలంగాణ ప్రజల కష్టాలను ఈరోజు పాలుపంచుకోకుండా ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు సార్లు ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారన్నారు. అక్రమంగా సంపాదించిన లక్ష కోట్ల సంపదను దోచుకున్న ముఖ్యమంత్రి కావాలా లేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రాష్ట్రం కావాలా అని ఆయన గుర్తు చేశారు. వనపర్తి పాలిటెక్నిక్ బంగ్లాకి రంగులు కూడా చేయలేదని, ఇదేనా అభివృద్ధి అంటే నేను ఈ పరిస్థితి చూస్తే ఇక్కడ ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి 2018 ఎలక్షన్లో తన ఆస్తులు, ఇప్పుడు 2023 ఎలక్షన్ లో మంత్రి ఆస్తులను ప్రజలు గమనించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని, దోపిడి రాజ్యం పోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి, మాజీ మంత్రి చిన్నా రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులుగా చీర్ల చందర్,శ్రీనివాస్ గౌడు, లక్కాకుల సతీష్ కుమార్, శంకర్ ప్రసాద్, కౌన్సిలర్ మాల వెంకటేశ్, కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మీ ఆశీస్సులే నా బలం.. - మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రజా ఆశీస్సులే బలగం,బలమని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి, ఖిలఘనపుం మండలంలో మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల కాలంలో కూడా ఇంత మంది ప్రజలు రావడం చాలా అనందంగా ఉందన్నారు. 2018 లో మొదటి సారి ఎమ్మెల్యే అయ్యి మంత్రిని అయ్యాయని, ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే 12 సార్లు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికంటే ఎక్కువ అభివృద్ధి చేశానన్నారు. నర్సింగాయి పల్లి వనపర్తి కి బంగారు తునకన్నారు.పాత పట్టణం అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మాత శిశు సంరక్షణ కేంద్రం, పీజీ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేశా నని, త్వరలో ఆర్టివో కార్యాలయం సైతం ఇక్కడ ఏర్పాటు కానున్నదన్నారు.వనపర్తి జిల్లా కేంద్రం కావడంతో ప్రైవేటు సంస్థలు అనేకం ఇక్కడకు వచ్చాయని, దీనివల్ల చాలా మందికి అనేక పనులు దొరుకుతున్నాయన్నారు.కారు గెలిస్తే నియోజకవర్గం ప్రజలందరూ గెలుస్తారన్నారు. 2 వేల పింఛన్ 5 వేలు అవుతుందని, పింఛన్ లేని అర్హులైన మహిళలు సౌభాగ్య లక్ష్మి, గృహలక్ష్మి పథకం కింద అందరికి అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర పెరుగుతూనే ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి రూ 400 లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉన్న వాళ్లకు రైతుభీమా ఇస్తున్నారని, భూమి లేని వారి పరిస్థితి ఏంటిదని ప్రజల నుండి వినతులు రాగా ప్రభుత్వం అలోచించి భూమి లేని నిరుపేదలకు రైతు బంధు తరహాలో కెసిఆర్ భీమాను అమలు చేయనున్నారన్నారు. తెచ్చుకున్న తెలంగాణ లో అన్ని రకాల వసతులు కల్పించుకున్నామని, కాంగ్రెస్ వాళ్లు వచ్చి ఎం చేస్తారని ఆయన ప్రశ్నించారు. 3250 డబుల్ బెడ్ రూ ఇండ్లు పూర్తి చేసి నిరుపేదలకు అందించామన్నారు. సూరాయపల్లి 474 మంది రైతులకు 11 విడతలో 5 కోట్ల 75 లక్షలు రైతుబంధు వచ్చాయ న్నారు. తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితి ని చూస్తే ప్రస్తుతం సాగునీళ్లు, మంచి నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పించడంతో అప్పటికి ఇప్పటికి చాలా మెరుగైందన్నారు. ఇంకా మెరుగు కావాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తు లో జరిగేవీ మీ కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం వల్ల ఏమి సాధ్యం అవుతుందో అదే చెబుతామన్నారు. ఈ రోజు నుండి రైతు బంధు రావాల్సి ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిటీ కి పిర్యాదు చేసి రైతు బంధు ఆపివేయడం జరిగిందన్నారు. రైతు బంధు వస్తే రైతులు బాగుపడుతారని అక్కసు తో రైతు బంధును రాకుండా చేసారని ఆయన చెప్పారు.

***మంత్రి సమక్షంలో పార్టీ చేరికలు..*** ఖిల్లాఘనపురంకి చెందిన రాంరెడ్డి తో పాటు 10 మంది వివిధ పార్టీల నుంచి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దీక్షలో ఉండి కూడా పార్టీలో చేరడం అయ్యప్ప స్వామి ఆశీర్వాదాం వచ్చిందని భావిస్తున్నాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఆశీర్వదించండి ..సమస్యలను పరిష్కరిస్తా!

**- దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి - కురుమన్న సన్నిధిలో ఆరు గ్యారంటీ అమలుకై బాండ్ తో హామీ**



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : నాకు హస్తం గుర్తుపై ఓటు వేసినన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీడీ యజమాన్యాలు ఏర్పాటుచేసిన బీడీ కార్మికుల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ బీడీ యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ మండలంలో బీడీ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని వారి బాధలు నాకు తెలుసునని వారి సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేలా ఆశీర్వదించాలని బీడీ కార్మికులను ఆయన కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో నాణ్యమైన వైద్యం తో పాటు 6 పడకల నుంచి 30 పడకల కు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన బీడీ కార్మికులకు హామీ ఇచ్చారు. నిరుపేదలైన బీడీ కార్మికులకు కేసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేశాయా అంటూ బీడీ కార్మికులను అడిగారు. మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిసి బీడీ యజమాన్యాలు కాంగ్రెస్ కు మద్దతు పలకడం శుభ సూచకమన్నారు. హస్తం గుర్తుకు ఓటేయాలని బీడీ కార్మికులను కోరారు. కురుమన్న సన్నిధిలో బాండ్ తో హామీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని శ్రీ కురుమూర్తి స్వామి సన్నిధిలో బాండ్ పేపర్ పై సంతకం చేసి హామీ ఇస్తున్నట్లు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బీడీ యాజమాన్యాలు సోహెల్ సెట్, జియా సెట్ ,నాసర్ సెట్, వసీం సెట్ ,షకీల్ సెట్, హసిఫ్ సెట్, అజీమ్ సెట్, నవీద్ సెట్, పార్టీ నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# నదికి హారతి ఇచ్చిన అర్చకులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** కార్తీక శోభ అల్లంపూర్ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో నెలకొనడంతో కార్తీక సోమవారం రోజు రాత్రి ఆలయ పాలకమండలి ఈవో ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు తుంగభద్రా నదికి 5 హారతులను ఇచ్చారు. కార్తీక మాసాలలో ప్రతి సంవత్సరం నదికి హారతి ఇవ్వడం నానవైతిగా వస్తున్నదని ఆలయ పాలకమండలి తెలిపారు. అందులో భాగంగా తుంగభద్రా నది దగ్గర పూల వనముతో మంట పాపను ఏర్పాటు చేసి తుంగభద్ర నది అమ్మకు ఆలయ అర్చకులతో ఐదు హారతులను ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ నదిహారతులలో వివిధ దృవ ప్రాంతాల నుంచి వచ్చిన పొందలాదిమంది భక్తులు పాల్గొని నదిహారతిని కనువిందు గా చూసి ఆనందించారు. తుంగభద్ర పుష్కర ఘాటు నందు ఏర్పాటుచేసిన నదిహారతికి భక్తులు తుంగభద్ర నది అమ్మకు హారతిస్తున్న సందర్భంగా అంగరంగ వైభవంగా హారతులను స్మరించుకోవడం జరిగింది. నది దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లంపూర్ ఎస్సై రమేష్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి...
# మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మాల ప్రజా సంఘాల జేఏసీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమానికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. మాలలంతా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో దళితుల అభివృద్ధిని కెసిఆర్ గాలికొదిలేసారని మండిపడ్డారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, రామస్వామి, శంకర్ నాయక్, పోలే రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్.** అనిరుధ్ రెడ్డి జనంపల్లి గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీలోకి బీజేపీ సీనియర్ నాయకులు కొల్లి నర్సింహులు చిర్ప సత్యం మరియు రేకులచౌడాపూర్ గ్రామ బీఆరెస్ నాయకులను, నవాబ్ పేట మండల కేంద్రంలోని జుంటిపల్లి నరేష్ ముదిరాజ్ అధికార బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల శాసనసభ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, నవాబుపేట్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని ఈరోజు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపిచుకుంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దేశానికి కాంగ్రెస్ కావాలి – రాష్ట్రానికి కెసిఆర్ పోవాలి

## - రేవంత్ రెడ్డిని గెలిపిస్తే తెలంగాణ సస్యశ్యామలం
## - కోస్గి బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** దేశానికి ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ సేవలు ఎంతో అవసరమని అదే తరణంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌యస్ ప్రభుత్వం పోవల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. కొడంగల్ అభ్యర్థి రేవంత్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ప్రియాంక గాంధీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ సేవలు ఎంతో అవసరం అన్నారు. ప్రజల ఆకాంక్షలను గమనించి తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఇక్కడ కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందనే విమర్శించారు. కెసిఆర్ గురించి తాను తెలుసుకొన్న కొన్ని విషయాలను ప్రజలకు వివరించారు. ఉద్యమం పేరిట చావుబతుకులతో పోరాడినట్లు నటించిన కెసిఆర్ ఆ తర్వాత బంగారు తెలంగాణ పేరు చెప్పి తన కుటుంబానికే పదవులు కట్టబెట్టి ప్రజా సంపదను ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇక్కడి అభ్యర్థి రేవంత్‌రెడ్డి 20 సంవత్సరాలుగా పోరాడుతూ కాంగ్రెస్‌లో తనకు పదవి కావాలని రాలేదని పార్టీ ఆయన సేవలను గుర్తించి తగిన పదవి ఇచ్చిందని గుర్తు చేశారు. కేవలం రాజకీయాల కోసం అధికారంలోకి వచ్చిన బిజెపి, టిఆర్‌యస్ పార్టీలను ఈ ఎన్నికల్లో తరమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యమ నేతలు, కార్మికులు, విద్యార్థులు బలిదానాలు చేయగా తెలంగాణ ఏర్పడిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేవలం కుటుంబ సంపాదనే ధ్యేయంగా కెసిఆర్ పాలన సాగించారన్నారు. ఇక్కడ జరిగిన ప్రాజెక్టులో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని కెసిఆర్ పనితీరును ప్రజలు గమనించారు అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలంగాణలో మాత్రం రాష్ట్రం కోసం ప్రజల ప్రాణాలు తీశారు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొత్తు రైతులకు, పేదలకు కాకుండా పెట్టుబడి దారులకు అందించడం సోచనియం అన్నారు. రైతుల ఋణమాఫీ చేయమంటే చేతకాని ప్రధాని నరేంద్రమోడీ అధాని, అంబాని వంటి పెట్టుబడిదార్ల ఋణాలు క్షణంలో మాఫీ చేస్తున్నారని ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని ఆమె కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ అభ్యర్థులు అందరు గెలుస్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతందని ఈ రాష్ట్రానికి పట్టిన శని విరగడ అవుతుందని అన్నారు. బహిరంగ సభలో రేవంత్‌రెడ్డితో పాటు మాజీ యంఎల్ఏ గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మళ్లీ బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మరాశిపల్లి, జంగారెడ్డిపల్లి, ఎల్లికల్, ఎల్లికల్ తాండ, అమర్‌సింగ్ తండా, పంజుగుల, ముకురాల, గుండూర్, లింగసానిపల్లి, రఘుపతి పేట, రామగిరి, తుర్కలపల్లి, తర్నికల్, తర్నికల్ తండా, తాండ్ర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర చెన్నకేశవ, వెల్దండ జడ్పిటిసి విజితా రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు, మహిళలు మంగళ హారతిలో వచ్చి విజయ తిలకం దిద్దారు, అదేవిధంగా జంగారెడ్డిపల్లి గ్రామంలో నాయకులు బన్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు, ఎల్లికల్ గ్రామంలో మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి జైపాల్ యాదవ్‌కు ఘనస్వాగతం పలికారు, అదేవిధంగా పంజుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ పద్మ అంజి యాదవ్, యువ నాయకులు దారమోని గణేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు, ముకురాల గ్రామంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు, గుండురు గ్రామంలో కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు, తర్నికల్ గ్రామంలో మండల నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు, తాండ్ర గ్రామంలో గ్రామ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు, ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమం, అభివృద్ధి ని చూసి ప్రజలు ఓటు వేయాలని అభ్యర్థించారు, గత 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు చేసిందేమీ లేదని, పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు, అభివృద్ధి చేసే టిఆర్ఎస్ కావాలో, ఎలాంటి అభివృద్ధి చేయని కాంగ్రెస్ కావాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మధ్యవర్తులు లేకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు, కెసిఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు, బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు, ఆయా గ్రామాల గ్రామదేవతలను దర్శించుకున్నారు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డికి మద్దతుగా ఆశదీప్ రెడ్డి ఎద్దుల బండిపై ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా సోమవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కయతి అశదీప్ రెడ్డి ఎద్దుల బండి పై ప్రచారం నిర్వహించారు, సోమవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో భారీ ర్యాలీ తో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు తిరుగుతూ గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని గ్రామస్తులను కోరారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిపిసిసిని కలిసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వంగూరు మండల మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ మండల మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా పిఆర్ఓ మిరియాల రాజయ్య లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర కాంగ్రెస్ ప్రచారంలో తీన్మార్ మల్లన్న



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి 25 వేల మెజారిటీతో గెలుస్తున్నాడని "క్యూ" న్యూస్ సీఈవో తీన్మార్ మల్లన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి మండల కేంద్రంలో మధుసూదన్ రెడ్డితో కలిసి ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, 30 తారీకు ఎన్నికల తర్వాత డిసెంబర్ 3 తారీకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రజలు మధుసూదన్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని, ఏ గ్రామంలో చూసినా తండోపతండాలుగా వస్తున్నారని తెలిపారు. వాగులలో ఇసుక, చెరువులలో నల్లమట్టిని అమ్ముకుని చెక్ డ్యామ్‌లలో కమిషన్లు దండుకుని కోట్ల రూపాయలు సంపాదించిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు సూచించారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందాం : వంశీకృష్ణ



**వంగూరు మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీలను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామని అచ్చంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఎన్నికల్లో భాగంగా ఆదివారం రాత్రి మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి వంగూరు ఉల్లంపల్లి కొండారెడ్డిపల్లి రంగాపూర్ గ్రామాలలో పర్యటించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేక విఫలమయ్యారనిమర్శించారు. నిరుపేదలకు డబల్‌బెడ్ రూమ్‌లు దళితులకు మూడెకరాలు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు కాలేదని విమర్శించారు. దళిత బంధు బీసీ బందులతో ఆ వర్గాలకు పూర్తిస్థాయిలో ఒరిగేది ఏమిలేదన్నారు. ఈ ప్రాంతానికి స్థానిక ఎమ్మెల్యే వర్గబెట్టింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తామని అన్నారు. మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ 4వేల నిరుద్యోగ భృతిని అమలు పరుస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వము ఏర్పడిన వెంటనేకచ్చితంగా అమలుపరుస్తామన్నారు. జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కేవీఎన్ రెడ్డి పండితరావు పాండురంగారెడ్డి ఎంపిటిసి రమేష్ గౌడ్ శంకర్ యాదవ్ హరీష్ రెడ్డి క్యామ మల్లయ్య నారాయణరెడ్డి కృష్ణారెడ్డినాగరాజు జనార్ధన్ శివకుమార్ పిట్టల రమేష్ ఏలేటి జంగయ్య గఫూర్ జంగయ్య గువ్వ శ్రీశైలం సత్తయ్య మల్లేష్ రఫీఆలూరి మల్లేష్ చంద్రయ్య సైదులు ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# రైతు జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం

- రాజకీయ లబ్ది తప్ప కాంగ్రెస్ పార్టీకి ఏమీ పట్టవ్
- నాడు తెలంగాణను ఎండబెట్టి సర్వనాశనం చేసింది
- నేడు తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తుంది
- కాంగ్రెస్ పార్టీ పై నిప్పులు చెరిగిన మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెండున్నర కోట్ల రైతుల కుటుంబాల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటమ డుతుందని మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం మంత్రి నిరంజన్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో నిప్పులు చెరిగారు. రాజకీయ లబ్ది తప్ప కాంగ్రెస్ పార్టీ కి ఏమిపట్టవని తెలిపారు. నాడు తెలంగాణను ఎండబెట్టి సర్వనాశనం చేసిందని ఆయన వెల్లడించారు. నేడు తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయ చూస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలికంగా కాంగ్రెస్ రైతుబంధును అడ్డుకోగలదేమో కానీ, డిసెంబరు 3 తర్వాత అడ్డుకోలేదని ఆయన పేర్కొన్నారు. నిస్సిగ్గుగా కాంగ్రెస్ రాజకీయాల కోసం అవరోధాలు సృష్టిస్తున్నదని ఆయన తెలిపారు. వ్యవసాయరంగాన్ని నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే తొలిసారి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. కోటి 50 లక్షల ఎకరాలకు 11 విడతలుగా రైతుబంధు అమలుచేస్తు న్నామని ఆయన విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలో వ్యవసాయం స్థిరపడ్డి, బలపడ్డదని తెలిపారు. ఎన్నికల కోసం రైతులు వ్యవసాయం అపలేరని, రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తున్నదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ లో ఒక నేత రైతుబంధు ఎందుకు అంటారని, .. మరొకరు 24 గంటల కరంటు ఎందుంటారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాటల్లో తెలంగాణ వ్యవసాయం మీద, తెలంగాణ రైతుల మీద కక్ష్య కనిపిస్తున్నదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు పథకాలను ఆపగలరేమో కానీ ప్రజలు ఎన్నుకునే కేసీఆర్ ప్రభుత్వాన్ని అడ్డుకోలేరని తెలిపారు. రైతులకు రైతుబంధు అందకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రలపై నిరంజన్ రెడ్డి ని ప్పులు చెరిగారు.

# సోదలు చేసిన బిఆర్ఎస్ గుండాలు జాగ్రత్త

## - కర్ణాటక రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సుధాకర్ రావు





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ నివాసంలో సోదలు చేసిన టిఆర్ఎస్ గుండాలు జాగ్రత్తని కర్ణాటక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సుధాకర్ రావు అన్నారు. సోమవారం రోజు శాంతినగర్ లోని ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్యే ఎన్నికలలో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని భయం పుట్టుకుందని ఆ భయంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులపై ఐటి దాడులు పేరుతో దొంగ గుండాలతో దాడులు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తుందని ఆరు గ్యారెంటీలకు రాష్ట్రంలో ప్రజలు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ నివాసంలో ఆయన సతీమణి కూతురు కోడలు మాత్రమే ఇంట్లో ఉండగా మకిలి బిఆర్ఎస్ ఐటీ అధికారుల మంటూ వారిపై గుండాయిజం ప్రవర్తించి దాడులు చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. ఐటీ అధికారుల మంటూ స్థానిక పోలీసుల సహకారంతో దాడులు చేయడం ఐటి అధికారుల ఐడి కార్డులు చూపించకపోవడం దాడులు చేసే ముందు మహిళా పోలీసులను కూడా వెంట పెట్టుకోకుండా వెళ్లి మహిళలపై వేధించడం సిగ్గుమాలిన పని అని అన్నారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులకు ఓడిపోతామనే భయం పుట్టుకుందని ఇలాంటి దాడులు చేయడం ఎంతవరకు సబబు అని బి ఆర్ ఎస్ నాయకులను ప్రశ్నించారు. సంపత్ కుమార్ నివాసానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో నకిలీ ఐటి అధికారులు పారిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని గ్రహించిన టిఆర్ఎస్ గుండాలు ఇలా రాత్రి సమయంలో దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి నకిలీ ఐటి గుండాల దాడులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని తెలిపారు. పోలీసులు కూడా నకిలీ ఐటీ గుండెలతో చేతులు కలపడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అల్లంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అందరి పడకుండా ధైర్యంగా ఉండాలని ఈ ఎన్నికలలో సంపత్ కుమార్ భారీ మెజారిటీతో గెలువబోతున్నాడని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ఇలాంటి గూండాలను ఏరువేస్తామని తెలిపారు కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు హామీలను ప్రజలకు అమలు చేస్తున్నామన్నారు ప్రస్తుతం మహిళలు కర్ణాటక రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ఒక కోటి 47 లక్షల మంది ప్రయాణం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా త్వరలోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా చలకేర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి రఘుమూర్తి. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కొత్తకోట ప్రకాష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతిపాలనను పరద్రోలండి : అసం సిఎం హేమంత బిస్వ శేర్మ





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలో ని సోమవారం నాడు బీజేపీ విజయ సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిగా అస్సాం సీఎం హేమంత బిస్వా శర్మ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 1200 మంది అమరుల ఫలితంగా ఎర్పడిన తెలంగాణ రాష్టంలో కెసిఆర్ కుటుంబం ఒకటే బాగుపడిందని,నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు అని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన 6నెలల లోగా గ్రూప్స్, పోలీస్, టీచర్స్ ఉద్యోగలను భర్తీ చేస్తామన్నారు, ఉజ్వల యోజన పథకం కింద సంవత్సరంకు 4 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, పెట్రోల్ డీజిల్ రేటు తగ్గిస్తామన్నారు. రైతులకు ఓకేసారి రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. దేవరకద్ర మండల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా కొండా ప్రశాంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని. దేవరకద్ర మండల కేంద్రంలో రైల్వే గేట్ సమస్య ను కూడా వెంటనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని వరు అన్నారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏగ్గని నరసింహులు రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి మహబూబ్నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి. మహబూబ్నగర్ జిల్లా మాజీ అధ్యక్షురాలు పద్మజ రెడ్డి. ప్రజెంట్లీ జిల్లా ఇన్చార్జ్ కెవిన్ రెడ్డి సర్పంచ్ కొండ విజయ లక్ష్మమ్మ. నంబిరాజు. నారాయణరెడ్డి. చంద్రశేఖర్ బిజెపి నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.